# <u>జమ్ము కాశ్మీర్ లో తీవ్రవాద దాడిని ఖండించిన ప్రధాన మంత్రి</u>

సెప్టెంబర్ 26, 2013

ఈ రోజు ఉదయం జమ్ము కాశ్మీర్ లోని హీరానగర్ పోలీసు స్టేషన్ మరియు సాంబ ఆర్మీ కాంప్ పైన జరిగిన క్రూరమైన తీవ్రవాద దాడిని ఖండించటానికి మాటలు లేవు. ఈ పిరికి దుశ్చర్య లో మృతి చెందిన సాహస ఆర్మీ మరియు పోలీసు ఆఫీసర్ల మరియు అమాయక ప్రజల కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపము తెలియచేస్తున్నాను. శాంతికి వ్యతిరేకులైన వారు చేస్తు వస్తున్న అనాగరిక మరియు కవ్వింపు చర్యల్లో ఇది ఇంకొకటి. సరిహద్దు అవతలనుంచి ప్రోత్సాహాన్ని మరియు అన్నీ రకాల సహాయాలను పొందుతూ నడుస్తున్న ఈ తీవ్రవాద ప్రమాదాన్ని ఎదుర్కొని అంతమొందించటానికి మేము గట్టిగా కట్టుబడిఉన్నాము. ఈ విధమైన దాడులు మమ్మల్ని ఏమి నిరుత్సాహపరచలేవు ఇంకా చర్చల ద్వారా అన్నీ సమస్యలు పరిష్కరించటానికి మేము చేస్తున్న కృషిని విఫలం చేయుటలో కృతకృత్యం కాలెవు.